నేడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పర్యటన

బెల్లంపల్లి, మే 5 :బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం బెల్లంపల్లిలో పర్యటించనున్నారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు ఉదయం 6.30 గంటల నుంచి ఏఎంసీ గ్రౌండ్, శాంతిఖని గని, సింగరేణి ఏరియా దవాఖాన, కూరగాయల మార్కెట్ కాంటా ఏరియాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, టీబీజీకేఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

కొలంగూడలో తాగునీటి వసతి కల్పించాలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న పోశన్న

కాగజ్‌నగర్, మే 5 : కాగజ్‌నగర్ మండలం వెంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొలంగూడలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ పోశన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. గ్రామంలోని బోర్‌వెల్‌లో నీరు అడుగంటిపోయాయని, నీరు బురదమయంగా వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మట్టి లారీల పట్టివేత

జైపూర్, మే 5: మండలంలోని రామారావుపేట శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలను రామగుండం కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఆ లారీలను జైపూర్ పోలీసులకు అప్పగించారు. అనుమతి లేని క్వారీ నుంచి మట్టిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిసింది. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా పట్టుకున్న లారీలకు అనుమతులుండడంతో వదిలి పెట్టినట్లు తెలిపారు.

అస్వస్థతకు గురై కానిస్టేబుల్ మృతి

సతీశ్ (ఫైల్)

సీసీసీ నస్పూర్, మే 5: సీసీసీ టౌన్‌షిప్‌లోని సింగరేణి స్విమ్మింగ్‌పూల్‌లో తీవ్ర అస్వస్థతకు గురై కానిస్టేబుల్ పంజాల సతీశ్ గౌడ్(41) మృతిచెందాడు. మంచిర్యాల పట్టణంలోని భరత్‌నగర్‌కు చెందిన పంజాల సతీశ్ మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతి రోజూ ఉదయం సీసీసీలోని సింగరేణి స్విమ్మింగ్‌పూల్‌కు పిల్లలతో కలిసి వస్తున్నాడు. ఆదివారం స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొడుతూ ఒక్కసారిగా డిహైడ్రేషన్‌తో తీవ్ర అస్వస్థతకు గురై అందులో మునిగిపోయాడు. అక్కడే ఉన్న వారు, కోచ్ గమనించి వెంటనే ఆయనను బయటకు తీసి సీపీఆర్ చేశారు. అనంతరం 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

హాజీపూర్, మే 5 : మండలంలోని బల రావుపేటకు చెందిన బొప్పు చరణ్(31) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు హాజీపూర్ ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... చరణ్ భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయంతో తెలియడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ విషయంపై భార్య, మామను నిలదీయగా వారు చులకనగా మాట్లాడి దూషించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

అన్నదానం, అంబలి పంపిణీ

రెబ్బెన, మే 5 : రెబ్బెన మండలం ఇందిరానగర్‌లోని కనకదుర్గాదేవి స్వయం భూ మహాంకాళి ఆలయంలో ఆదివారం భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుడు దేవర వినోద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం, అంబలి ఏర్పాటు చేశారు.

డబ్బు లిస్తేనే సర్టిఫికెట్..!

- అక్కడ ఆయనే తహసీల్దార్
- కాంట్రాక్ట్ ఉద్యోగి సై అంటేనే సర్టిఫికెట్
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

బెల్లంపల్లి తహసీల్ కార్యాలయం

బెల్లంపల్లి, మే 5 :బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో డబ్బులిస్తేనే కులం, నివాసం, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలు ఇస్తారనే విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా కార్యాలయంలో తిష్టవేసిన ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి అన్ని తానే అయి వ్యవహరిస్తున్నాడని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురుకుల పాఠశాలలో ప్రవేశాలు, ఇంటర్, డిగ్రీ కోర్సులు, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. ముందుగా ఈ సర్టిఫికెట్ల కోసం పట్టణంలోని పలు మీ సేవ కేంద్రాల్లో విద్యార్థులు, అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మీ సేవ సిబ్బంది సంబంధిత రసీదులను అందజేస్తారు. కాని వాటిలో డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే తహసీల్ కార్యాలయంలో సర్టిఫికెట్ ఇవ్వడం ఇక్కడ పరిపాటిగా మారింది. డబ్బులు ఇవ్వని వారి సర్టిఫికెట్లను కార్యాలయంలోని ఓ గదిలో మూలకు పడేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్టిఫికెట్ విద్యార్థులు వాటి కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. సర్టిఫికెట్ల కోసం కార్యాలయానికి వెళ్లే అక్కడి సిబ్బంది నుంచి ఎలాంటి సమాచారం ఉండడం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సీఈవోలో సీటు వచ్చిన విద్యార్థికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం చేయడంతో సదరు విద్యార్థి కుటుంబ సభ్యులు ఆందోళన చేయడం బెల్లంపల్లిలో సంచలనం రేపింది. కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులు దృష్టికి రావడంతో అదే రోజు రాత్రి తొమ్మిది గంటల తర్వాత హుటాహుటిన అతనికి సర్టిఫికెట్లు అందించారు. అప్పటికే కుప్పలు తెప్పలుగా పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సదరు అభ్యర్థులకు అందించారు.

ఏ తహసీల్దార్ వచ్చినా...ఆ ఉద్యోగి కనుసన్నల్లోనే..

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సదరు కాంట్రాక్ట్ ఉద్యోగి గురించి అడిగి ఆయన కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని పట్టణ ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులకు ముడుపులు చెల్లిస్తామని బాహాటంగానే సంబంధిత సర్టిఫికెట్ దారులకు సదరు కాంట్రాక్ట్ ఉద్యోగి చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల సదరు ఉద్యోగికి చెన్నూర్‌కు బదిలీ అయినప్పటికీ ఉన్నతాధికారుల ఆశీస్సులతో వెళ్లలేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్టిఫికెట్లు జారీలో జాప్యం చేయకుండా చూడాలని, మామూళ్ల పర్వం కొనసాగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల బిజీతో జాప్యం..

ఎన్నికల బిజీ తో కులం, నివాసం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల పంపిణీలో జాప్యం జరుగుతున్నది. తాను ఇటీవలే బెల్లంపల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించాను. తహసీల్ కార్యాలయంలో పైసలు తీసుకుని సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారన్నా విషయం తన దృష్టికి వచ్చింది. వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన అప్పటి వరకు ఉన్న సర్టిఫికెట్లను పంపిణీ చేశాను. అప్పటి నుంచి ప్రతి రోజూ ఎప్పటికప్పుడు సర్టిఫికెట్లను జారీ చేయడాన్ని పర్యవేక్షిస్తున్నాను. ఏవైనా సమస్యలుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలి

-ప్రసాద్, తహసీల్దార్, బెల్లంపల్లి

ప్రభుత్వ ఉద్యోగిని నియమించాలి

బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో కులం, నివాసం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే కాంట్రాక్ట్ ఉద్యోగిని తొలగించి ప్రభుత్వ ఉద్యోగిని నియమించాలి. పైసలు ఇస్తేనే సర్టిఫికెట్ లేదంటే మూలకు పడవేసే ధోరణితో అతను వ్యవహరిస్తున్నాడు. 2017లో చెన్నూర్‌కు ట్రాన్స్‌ఫర్ అయినా తన పలుకుబడితో ఇక్కడే కొనసాగుతున్నాడు. సంబంధిత అధికారులంతా సదరు ఉద్యోగికే వంత పాడుతున్నాడు. నిరుపేద అభ్యర్థులు సర్టిఫికెట్ల కోసం వెళ్తే కార్యాలయ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

-పసులేటి వెంకటేశ్, పట్టణవాసి

నిరసన కార్యక్రమాలు చేస్తేనే సర్టిఫికెట్లు ఇస్తుండ్రు..

నాకు సీవోఈలో సీటు వచ్చింది. సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నా. చాలా సార్లు తహసీల్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఇవ్వలేదు. సర్టిఫికెట్ ఇవ్వకపోతే అడ్మిషన్ దొరకని పరిస్థితి వచ్చింది. చివరికి మా నాన్న మనోజ్‌తో కలిసి కార్యాలయంలో గత నెల 4న నిరసన చేపట్టి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాను. దీంతో అదనపు కలెక్టర్ రాహుల్ స్పందించి సర్టిఫికెట్ ఇప్పించారు. ఇక్కడ సర్టిఫికెట్ అడిగితే సైట్ ప్రాబ్లం ఉందని చెబుతున్నారు. పైసలిచ్చిన వారికి మాత్రం ఒకే రోజులో సర్టిఫికెట్లు ఇస్తున్నారు. బజార్ ఏరియాలోని ఓ మీసేవా ద్వారా వెళ్లి డబ్బులిస్తే ఆదాయ ధ్రువీకరణ, ఇతర పత్రాలు వెంటనే జారీ చేస్తున్నారు.

-ప్రథమ్ పాండే, విద్యార్థి

కాంగ్రెస్, బీజేపీలను నమ్మేది లేదు

- ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

జైనూర్: కరపత్రాలు అందజేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జూర్, మే 5 : కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని జడ్పీటీసీ పుష్పలత అన్నారు. ఆదివారం మండలంలోని మర్తిడి, కోర్తె గూడ గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్రంలోని బీజేపీ మత విద్వేషాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాయిని భాగ్య, నాయకులు రాజన్న, సురేశ్ గౌడ్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మే 5 :

ఆసిఫాబాద్ మండలంలోని ఇప్పలన్‌వేగం, తేనుగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జాబోరే రవీందర్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మాజీ సర్పంచ్‌లు కిష్టయ్య, బలరాం, నాయకులు సాలం, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జైనూర్ మండలంలో..

జైనూర్, మే 5 : జైనూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనకయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బెజ్జూర్ : మర్తిడిలో మహిళ లతో కలిసి ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ పుష్పలత

కెరమెరి మండలంలో..

కెరమెరి, మే 5 : మండలంలోని అంతాపూర్, బోల పటార్, ఇందిరానగర్, పద్మావతి, ఏసాపూర్, నారాయణగూడ, లేండిగూడ, గౌరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆనంద్‌రావ్, మాజీ ఎంపీటీసీ రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు రాథోడ్ రూప్‌లాల్, కుమ్రం భీంరావ్, వినేశ్, రాంచందర్ పాల్గొన్నారు.

రెబ్బెన మండలంలో..

రెబ్బెన, మే 5: మండలంలోని తుంగెడ, మదావాయిగూడ, కొండపల్లి, గోలేటితో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ఎంపీపీ గజ్జుల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్ గౌడ్, నాయకులు మన్యం పద్మ, పల్లె రాజేశ్వర్‌రావు, అజయ్‌జైస్వాల్, దుర్గరావు, జుమ్మిడి ఆనందరావు, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కెరమెరి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెబ్బెన : తుంగెడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొప్పుల ఈశ్వర్‌కే మద్దతుగా నిలవాలి

కోటపల్లి, మే 5 : పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌నే గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్ కోరారు. కోటపల్లి మండలంలోని అర్జునగుట్ట, రాపనపల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున ఇంటింటా ప్రచారం చేశారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విరక్తితో ఉన్నారని, రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు ఆసంపల్లి సంపత్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఒద్ది మల్లేశ్, ఆసంపల్లి అనిల్, భుర్తి సురేశ్, అనిల్, అట్టెల ప్రభాకర్, అరుణ్, నవీన్, గుర్రం రాజు, ఆసంపల్లి సురేందర్, కావిరి సంతోష్, చకినారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో ప్రచారం పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కోటపల్లి : అర్జునగుట్టలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్

చెన్నూర్‌లో గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

చెన్నూర్, మే 5: చెన్నూర్ పట్టణంలోని 8వ వార్డు ఎమ్మెల్యే కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం గడపగడపకూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలతో మోసం చేసిందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు, పోస్టర్లను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జోడు శంకర్, రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, కొండపర్తి వెంకటరాజం, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తాం

- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంఘం జిల్లా అధ్యక్షుడు లింగంపెల్లి రాజలింగం

మాట్లాడుతున్న నాయకులు.

దండేపల్లి, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో తమ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంఘం జిల్లా అధ్యక్షుడు లింగంపెల్లి రాజలింగం మాట్లాడారు. గత కేసీఆర్ సర్కారు అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుప్పపెల్లి రవి, కొండుకూరి రాజు, మండల అధ్యక్షుడు రేగుంట శ్రీనివాస్, రాజేశ్, రాజు, తదితరులున్నారు.

బీజేపీకి బుద్ధి చెప్పాలి

మాట్లాడుతున్న రేగుంట సునీల్ మాదిగ

జైపూర్, మే 5: మాదిగ కులస్తులను మోసం చేసిన భారతీయ జనతా పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై 2014 సంవత్సర నుంచి హామీలిస్తూ అమలు చేయకుండా బీజేపీ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడారి మల్లేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు జలంపల్లి భానేశ్, నాయకులు శ్రీకాంత్, రామయ్య, రాజు, తిరుపతి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

సమావేశంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

కాగజ్‌నగర్, మే 5 : కాగజ్‌నగర్ పట్టణం ద్వారకానగర్ కాలనీలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపారరీత్య స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరై తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు స్వరా జ్యం, రేణుక, సుజాత, రాంచందర్, లక్ష్మణ్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు భిక్షపతిమున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీశ్‌కుమార్, పాఠశాల కమిటీ ప్రతినిధి మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కరెంట్ స్తంభం

ఒకవైపు వంగి ఉన్న స్తంభం

మంచిర్యాలటౌన్, మే 5 : మంచిర్యాల పట్టణంలోని సున్నంబట్టి వాడలో ప్రధాన రహదారి పక్కన కరెంట్ స్తంభం ఒక వైపునకు వంగి ప్రమాదకరంగా మారింది. ఏ సమయంలో ఏం జరుగుతుందోనని పక్కనే ఉన్న ఇంటి యజమాని గట్టయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల కిందట ప్రధాన రహదారి విస్తరణ పనులు చేసే క్రమంలో ఈ స్తంభం తమ ఇంటి వైపునకు వంగి పోయిందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరగకముందే ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

సింగరేణి

రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడి మృతి

సీసీసీ నస్పూర్, మే 5: సీసీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరగారిపల్లె చెరువు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడు బన్న హన్మంతు మృతి చెందాడు. రామకృష్ణాపూర్ పట్టణంలోని నాగార్జునకాలనీకి చెందిన బన్న హన్మంతు శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే-5గనిలో కోల్‌కట్టర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం రామకృష్ణాపూర్ ఆర్‌కే-5గని నుంచి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో దొరగారిపల్లె చెరువు సమీపంలో వాహనం అదుపు తప్పి కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. కొనఊపిరితో ఉన్న హన్మంతును బతికించానికి అక్కడే ఉన్న యువకులు సీపీఆర్ చేశారు. అనంతరం ఆయనను 108 అంబులెన్స్‌లో సమీపంలో సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ-2 జితేందర్‌సింగ్ తెలిపారు.

తలసేమియా వ్యాధి పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఐఆర్‌సీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

మంచిర్యాల ఏసీసీ, మే 5: తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి, రక్తదానంపై ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలోని వాకర్స్ క్లబ్ సభ్యులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సభ్యులు కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇద్దరు వ్యాధి వాహకాలుంటే పెళ్లి చేసుకుంటే పుట్టబోయే పిల్లలకు వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాధిగ్రస్తులు ప్రతి 15 రోజులకోసారి జీవితాంతం రక్తం ఎక్కించుకోవాలని, ఖరీదైన మందులు వాడాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధిని పూర్తిగా బోన్ మారో మార్పిడితో నయం చేయవచ్చని పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ సభ్యులు, ఫిట్‌నెస్ సెంటర్ సభ్యులు వారి కుటుంబ సభ్యులతో వచ్చి హెచ్‌బీఏ2 రక్త పరీక్ష చేసుకోవాలని, వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వీరస్వామి, ఫిట్‌నెస్ సెంటర్ సభ్యులు, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా, ఐఆర్‌సీఎస్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఐఆర్‌సీఎస్ సభ్యులు

ఈ నెల 8న అంతర్జాతీయ తలసేమియా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల ఐఆర్‌సీఎస్ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యుల సమావేశాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆనంద నిలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న మంచిర్యాల లయన్స్ భవన్‌లో తలసేమియా వ్యాధిపై అవగాహన సదస్సు, 8న ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయో వృద్ధుల సహాయార్థం డా.తిరుమల రావు న్యూరో సర్జన్‌తో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు ఉంటాయని, రక్త నిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, జిల్లా కోశాధికారి సత్యపాల్ రెడ్డి, తదితరులున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

కొత్తరోడ్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

శ్రీరాంపూర్, మే 5 : శ్రీరాంపూర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఎస్ఐ సంతోష్‌కుమార్ కోరారు. ఆదివారం శ్రీరాంపూర్ ఆర్కే 6 గుడిసెలు, కొత్తరోడ్‌లో కార్మికులు, యువకులతో ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్ర